# సుక్క-సెంద్రుడు

## తటవర్తి రామకృష్ణ

ఆకాసెంలో సవితి సెంద్రుడు నీరసంగా వెలుగుతున్నాడు.

కట్టపడి పనిసేసినాకా కూడా ఆ కట్టం విలువ ఎరక్కండా ఆ కూలోడి సేతిలో పావలా ఎట్టినప్పుడు ఆడి ముఖంలో ఎంత నీరసం అగుపిస్తాదో అంత నీరసంగానూ ఎలుగుతున్నాడు ఆకాసెంలో సెంద్రుడు.

సుక్కలు కూడా మినుకు మినుకు మంటున్నాయి.

సెంద్రుడికి కూసింత దూరంలో ఒక సుక్క మాత్తరం బాగా ఎలుగుతున్నాది.

'నాకున్న ఈ ఎలుగు సాశ్వితం... నీ ఎలుగులు మాత్రం పెరుగుతా వుంటాయి... తరుగుతా వుంటాయి' అని ఆ సుక్క సెంద్రుడితో సెప్తున్నట్టు తోచింది కుక్కి మంచంలో పడుకొని ఆకాశంలోకి సూస్తున్న సెంద్రుడుకి.

సెంద్రుడి పూర్తిపేరు 'సెంద్రారావు'. ఆడిని అందరూ 'సెంద్రు'డనే పిలుత్తా వుంటారు.

ఆడు పెద్దిరెడ్డిగారి పొలంలో పనిసేత్తావుంటాడు. పాతిక సొంవత్సరాల వయసున్నాది ఆడికి. కండబలం వున్నోడు. రెక్కలు ముక్కలు సేసుకుని కట్టపడతా వుంటాడు. అందుకోసమే గావోలు... పెద్దిరెడ్డిగారికి ఆడంటే సానా ఇట్టం.

సెంద్రుడు ఆ రోజు సానా ఉత్సాహంగా వున్నాడు. అందుకోసమే గావోలు... పాక ముందు కుక్కి మంచం ఏసుకుని దానిమీద అడ్డంగా తొంగుండిపోయి ఆకాసెంలోకి సూస్తా సుక్కలు నెక్కపెట్టసాగేడు. ఆ పని సెయ్యడం అసాద్దెం అని తోచినాది. అందుకే సూపులు మరల్చుకుని లోపల్లోపల "లలలా..." అంటూ ఏదో లల్లాయి పదాలు పాడసాగేడు.

'ఒర్నీయవ్వ... ఈ రోజు ఏట్టయినాది నాకు... గొప్ప సంతోసంగున్నాది... కడుపులో సుక్క ఏసుకున్నందువల్లనా ఏంది... కడుపులో మందు ఏసుకోటంవల్ల ఇంత ఆనందం కలుగుతాదన్న ఇసయం ఈ రోజు దాకా తెలవలేదు... నెకుంటే... దీన్సిగదరగ... తాగుడు ఎప్పుడో మొదలెట్టి వుందును....'' అనుకున్నాడు.

ఆడు ఎన్నడూ తాగనేదు. ఈ రోజు మాత్తరం... ఆడి జతగాడొకడు బలవంతంసేసి ఆడికి నాటుసారా తాగిపించేడు. అలా కడుపు లోపలకెల్లి పోయిన సారా ఆడిని నిలవనీయకండా సేత్తంది. అందుకే గందా... ఇంతకాలం తాగుడుకి దూరంగా వుండిపోయినందుకని ఆడు బాదపడుతున్నాడు!

ఆడితల్లి ఎంకమ్మ... ఆ సమయాన కూతురి కాడికని ఏరే ఊరు ఎల్లిపోయినాది. అందుకోసవే ఆ గుడిసెలో వుండేది ఆడొక్కడే.

"తను తాగిన ఇసయం తెలిత్తే అమ్మ సంపేసి వుండేది. మంచిగైనాది... అక్కకాడికి ఎల్లిపోయినాది...'' అనుకున్నాడు.

ఎంకమ్మ మొగుడు పెద్ద తాగుబోతు. అలా తాగి తాగి పేనాలు పోగొట్టుకున్నాడు. అందుకే ఎంకమ్మకు తాగుడంటే పీకల్దాకా కోపం.

''ఒరేయ్ సెంద్రా... నువ్వు మాత్తరం ఆ ఎదవపని సెయ్యకురా...'' అని కొడుక్కి సెప్పింది.

''సీ... సీ... అసలా జోలికి పోనుగందా... ఏవున్నాది అందులో...'' అని తల్లికి ఆడు మాట ఇచ్చేడు.

ఈ రోజు... తల్లిలేని సమయంలో... తాగి ఒచ్చేడు. ఆ మైకంలోనే ఇంకా ముందు ముందు తాగాలన్న ఇసయం గట్టిగా అనుకున్నాడు మనసులో. ఆ ఇసయం ఎంకమ్మకు తెలిసి నాదంటే ఆమె గుండెసెరువై పోగలదు.

సెంద్రుడి మనసులో ఏమూల్నో మరుగైపోయి వున్నాది ఓ కోరిక...

అది ఇప్పుడు బయటకు ఒచ్చినాది.

అసలే ఒయసులో వున్నడు. అందులోనూ పెల్లికానోడు. అందాలు సొంతం సేసుకన్న ఆడకూతురు ఎదురుగా అగుపడితే కన్నులప్పగించి సూడమని ఆడి మనసు రోదసేస్తా వుంటది. సీరకొంగు తాలూకు రెపరెపలు కనబడ్డపుడు ఆడిలో సెలనంపుట్టుకు వస్తాది. పెల్లి సేసుకోవాలని, ఆడదానితో సుకం పంచుకోవాలని ఆడికి తరుసు అనిపిత్తావుంటాది గానీ తల్లితో ఈ ఇసయం సెప్పాలంటే సిగ్గు పడిపోతాడు.

ఈ సల్లని రేత్తిరి కడుపులో ఏసుకున్న సుక్క ఆడిని నిలవనీయకుండా అలజడి సేత్తన్న సమయంలో ఆడికి 'సుక్క' గ్యాపకం ఒచ్చినాది.

సుక్క ఒయసులో వున్నగుంట. ఈడి గుడిసెకి పది గుడిసెల తర్వాత దాని గుడిసె ఉన్నాది. పొలాలంట తిరుగుతూ గడ్డి కోసుకుని అది అమ్ముకుని బతుకుతా వుంటది. సుక్కని సూసినపుడల్లా ఆడి మనసు వశం తప్పతాది. సుక్క అందం గురుతు రాగానే ఆడిగుండెల్లో అమృతం పొంగినాది. ఎంత బాగుంటాది!

ఒకసారి సుక్క రూపం గ్యాపకం సేసుకున్నాడు.

సన్నగా తీగలాంటి ఒల్లుదానిది. చారెడు జుట్టు కొప్పులాసుట్టుకుని, అందులో ముద్దబంతిపూలు ఎట్టుకుని, పిక్కలపైకి బిగించుకుని సీరకట్టుకుని ఒక సేత్తో కొడవలి పట్టుకుని, నెత్తిమీద గడ్డిమోపు పడి పోకుండా మరో సేత్తో పట్టుకుని అది నడుత్తా పోతంటే ఆడికి సూడబుద్ధిపుడుతాది. అది నడుస్తున్న నేలమీద ఎల్లికిలా పండుకోవాలన్పిస్తది. అది తొక్కిన మట్టి ఎత్తి తెచ్చుకుని పూజసేసు కోవాలన్పిస్తుంది. ఆమె బరువైన పరువాలు, ఎత్తయిన పిరుదులు ఆడిని పిచ్చోడిని చేస్తాయి. ఏదో పాపం చేసుకున్నందుకది ఈ భూలోకంలో మడిసిగా పుట్టినాదిగానీ దేవ లోకంలో ఉండాల్సిన అప్సరస అదని సాలాసార్లు ఆడు అనుకున్నాడు. ఆమెకున్న బారిడేసి కళ్ళు మిలమిలా మెరుత్తా తన్ను పిలుస్తన్నాయని సాలాసార్లు ఆడు బెమపడ్డాడు.

సుక్కను తొలిసారి సూసినప్పుడే ఆమెను పెల్లిచేసుకుని ఆ పిల్లదానికి సొంతం అయిన అందాలన్నీ తను సొంతం సేసుకోవాలని అనుకున్నాడు గానీ ఆడికంత అదృష్టం నేకపోయినాది. ఎందుకంటే... సుక్కకు పెల్లి అయిపోనాది.

'ఎంత పనిసేసావు బొగమంతుడా...' అని వాపోయిండు.

ఆడికంత వరకూ కంటికి నచ్చిన పిల్ల ఎవురూ కనరాలేదు. సుక్క కనపడినాది గదా అనుకుంటా

> సుక్క ఒయసులో వున్న గుంట. గడ్డి అమ్ముకుని బతుకుతావుంటది. సుక్కని సూచినపుడల్లా ఆడి మనసు వశం తప్పతాది. సుక్క అందం గురుతు రాగానే ఆడిగుండెల్లో అమృతం పొంగినాది. ఎంత బాగుంటాది!



వుంటే ఆమెకు పెళ్ళి అయిపోనాది. సాలా రోజులు సికాకుతో గడిపేదు. దాని మొగుడు కోటేసుగాడు. ఆడొక తాగుబోతు ఎదవ. సంపాదించుకున్న నాలుగు డబ్బులూ తాగటం కోసం కరుసుసేత్తాడు. అందుకోసమే పాపం సుక్క గడ్డి అమ్ముకుని బతకాల్సి ఒస్తంది. సుక్కలో ఆడికి కనపడని నిసా ఆ సారాలో ఏటుందో ఎంతగా ఆలోసించినా సెంద్రుడికి అర్థం

కానేదు. పెల్లాన్ని సుకపెట్టడం సేతకాని సవట... ఆ ఎదవ వున్న సోట తనుంటే సుక్కాను నెత్తిమీద ఎట్టుకుని పూజసేసేవోడు. అంతే గాదు... తాగేందుకు తనకాడ డబ్బునేకపోతే సుక్కాను డబ్బులిమ్మంటా పీడిస్తాడు. మొగుడలా తాగుబోతు పెదవకావడం నచ్చని సుక్కా డబ్బులియ్యనంటే దాన్ని అట్టుకుని సితగ్గొడతాడు. ఎదవన్నర ఎదవ...

కోటేశ్ గాడితో సుక్కా విసిగిపోయినాదన్న ఇసయం సెంద్రుడికి తెలుసు. "ఆడితో ఎందుకే నీకు ఆడిని ఒగ్గేసి నాకాడకొచ్చేయి... నిన్ను సుకపెడతాను.. అని సుక్కాతో సెప్పాలని సెంద్రుడు చాలా సార్లు అనుకున్నాడు కానీ ఎందుకో ఆడు సెప్పలేపోతున్నాడు.

'సుక్కా తన మీద మనసు పడితే బాగుండు... ' అనుకున్నాడు.

సుక్కాకు తనంటే ఒల్లమాలిన పేమ అని నాలుగురోజుల నాడు ఆడికి తెలిసినాది.

'సుక్కా తన్ని పేమిస్తాంది.. అందుకే తన్ని సావు నుంచి రచ్చించినాది..' అని మరోసారి అనుకున్నాడు సెంద్రుడు.

నాలుగు రోజుల ముందునాడు జరిగిన ఇసయం ఆడికి గురుతుకొచ్చినాది... మిట్టమద్దేనం సూరీడు ఆకాసెంలో సురసురా మండుతున్న ఏలలో తను పెద్దిరెడ్డిగారి సెరుకు తోట నరుకుతున్నాడు. సెరుకు కొట్టడం సానా బాగం అయిపోనాది. కొద్దిపాటి మిగిలినాది. ఆడు దీచ్చగా పని చేసుకుంటూనే కూస్తంత దూరంలో ఒంగుని గడ్డికోసుకుంటున్న సుక్కా ఒంక దొంగ సూపులు సూత్తున్నాడు. అది ఒంగున్నపుడు ఆమెలో ఏదో గమ్మత్తు అగుపడ్డాది వాడికి.

కిందకు ఏలాడుతున్న ఆమె రొమ్ములు ఆడిలో కలవరం పుట్టించినాయి. ఆమె గురించి ఆలోసిత్తానే ఆడు పని చేస్తున్నాడు.

"ఇష్" అంటూ సప్పుడైనాది. లోపల్నుంచి పొడుగాటి పాము ఒకటి బయట కొచ్చింది. ఇంతకాలం సెరుకు తోటలో మద్దెన ఉన్నాది కాబోలు... తోట నరుకుతా వుంటే బయటకొచ్చి ఆడి భుజం మీద కాటువేసి క్రిందకు జారిపోసాగింది. సచ్చేంత బాధ కల్గింది ఆడికి. పాము కరిసిన సోట రకతం ఒస్తాంది.

'అబ్బా'... అంటూ భుజం పట్టుకుని గట్టిగా అరిసేడు.

ఆడితోపాటు మిగతా కూలీ అందరూ ఆ సమయంలో ఆడ లేరు. బువ్వ తినడానికి ఎల్లిపోనారు. ఆడిని కూడా పిలిసేరు కానీ ఆడు ఎల్లలే. అందుక్కారణం సుక్కా అందాలు సూత్తా వుండొచ్చనే అలా ఉండి పోనాడు.

సెంద్రుడి కేక ఇంది సుక్కా. ఎటయినాది బొగవంతుడా' అని కంగారు పడతా సేతిలో కొడవలి అట్టుకుని ఆడికేసి పరుగు తీసినాది. దూరంగా పారిపోతున్న మిన్నాగు.

సంద్రుడి దగ్గర కొచ్చినాది సుక్కా.

"కూసోరా.... " అంది. ఆడు కూకున్నాడు.

సెంద్రుడి భుజాన్ని తన రెండు సేతుల్లోకి తీసుకుని పాము కరిసిన సోట తన నోరు ఎట్టి గట్టిగా రకతం తన నోట్లోకి పీల్చుకో సాగింది సుక్కా.

అడికేం అర్థం కావడం లేదు. సుక్కా వంక సూత్తా ఉండి పోయేడు. ఆడు ఒక్కాటే సూత్తన్నాడు. సుక్కా నోరు తన భుజం మీద ఉన్నాది.

నోట్లోకి రకతం పీల్చుకుని బయటకు ఉమ్మతాంది సుక్కా. నాలుగైదు సార్లు సేసింది ఆ యిదంగా.

తన కంత దగ్గర్లో కూసున్న సుక్కావంక



సరదా

"ఇదివరకులా నాతో సిన్మాలకీ షికార్లకీ రావటం లేదేం రాధా?" కిష్ణారావ్ అడిగాడు.

"ఈ మధ్య వాటన్నిటికీ మావారే తీసుకెళ్తున్నార్లే" చెప్పింది.

—చామర్తి సాయిగంగాధర్
(విజయవాడ)






బావ

గుర్నాథం కొత్త పెళ్ళాన్ని బ స్సెక్కిస్తూ అన్నాడు—

"సీతా నిన్నొదిలి ఎలా వుంటానూ?"

"అరె. మా బావకూడా అచ్చు ఇలానే అంటాడు" అని నాలిక్కరుచుకుంది.

"మీ బావ నీతోనా?" కోపంగా అన్నాడు.

"నాతో ఎందుకంటాడు. మా అక్కతో" నవ్వి అంది.

—కె.సురేఖ (హైదరాబాద్)

సంతోషంగా చూడసాగాడు ఆడు. సుక్కను అంత దగ్గర్లో ఆడు ఎన్నడూ సూడనేదు. పాము కరిసిన బాధలో గూడా ఆడు సుక్క అందాల గురించే ఆలోచిత్తా వున్నాడు. సొరగంలో రంబ అంటే ఈ సుక్కలానే ఉంటాది కాబోలు..' అనుకున్నాడు.

ఆడి పేనాలు కాపాడాలన్న పెయుత్నంలో సుక్కవుంది. పయిట జారిపోయినా సూసుకోనేదు. సెంద్రుడి సూపులు మాత్తరం పైటలేని సుక్క జాకట్ మీదకు పోనాయి. ఆమె ఎత్తయిన పాలిండ్లను కల్లు ఇంతలు చేసి సూడసాగేడు. సుక్క పైట సరిచేసుకుంది. సీర చింపి ఆడికి కట్టు కట్టినాది.

"ఇసం బయటకు పోనాదిలే... ఇక నీకు ఏటీ గాదు.. గాబరా పడమాకు...' అంది లేచి నిలబడి.

సుక్కవైపు కృతజ్ఞతగా సూసేడు ఆడు.

"సుక్కా... నన్ను బతికించేవు... నీవు ఈడ నేకపోతే నేను సచ్చిపోయి ఉందును. నీ రునం నేను తీరుసుకోలేను...'' అన్నాడు.

సిన్నగా నవ్వింది సుక్క. ఆ నవ్వులో ఆడికి మల్లెలు కురిసినట్టని పించినాది.

"ఓసోస్... అదే మంత పెద్దసాయం... నేను ఈడ ఉన్నాను కనుక సాయంచేశాను. ఒక్కడివీ ఈడ ఎందుకున్నావు? ఆల్లతోపాటు బోయనం సెయ్యడానికి పోనేదు ఎందుకు?'' అడిగింది సుక్క.

'నీ కోసమే..' అని మనసులో అనుకుని ఊరుకుండి పోయేడు.

సుక్క ఎల్లిపోడానికని నాలుగడుగులు ఏసింది. ఎనకనుంచి సెంద్రుడు ఆమె సెయ్యిపట్టుకున్నాడు.

'నీ రునం తీరుసుకోలేను...' అన్నాడు.

"అదేమన్న మాట... ఇక ముందెన్నడూ ఒంటరిగా పనిసెయ్యకు. ఏదైనా అయితే తోడుగా ఎవురూ లేకపోతే కట్టంగందా...'' అని సెప్పి సెయ్యి యిడిపించుకుని ఎల్లిపోయి గడ్డి కోసుకోసాగినాది సుక్క.

పొలంలో నేల మీదనే కూరుసుండి పోయి సుక్కవగ క సూత్తా వుండిపోయేడు.

ఆ యిసయం గ్యాపకం ఒచ్చినాది ఆడికి.

సుక్క తన మీద మనసు పడతాంది. మొగుడితో యిసిగిపోయి మారు మనువు సేసుకోవాలని అనుకుంటాది... అందుకే సచ్చిపోయే తనని పేణాలు ఒడ్డి రచ్చించినాది... ఆడ కూతురు... అంతకంటే యివరంగా ఏం సెప్పద్ది? ఆమె సెర్యలు తను అర్థం చేసుకోవాలి. ఒరేయ్ సెంద్రుడూ... నా మొగుడో పనికి మాలినోడు. ఆడిని కట్టుకున్న నాకు సుకం లేదు. ఈ తాగుబోతు ఎదవ రోజూ నన్ను సంపుతున్నాడు. ఆడివి ఒగ్గేత్తాను. నువ్వు మంచోడివి. అందం కలోడివి... నన్ను సేసుకో...' అని సెప్పలేకపోతాంది. అందుకే తన పేనం లాంటి తన్ను సావకుండా రచ్చించినాది.

'ఏం మగోడివిరా... నిన్ను రచ్చించినది ఎందుకను కున్నావురా... నా బతుకులో ఎన్నెల కాయిత్తావని కదరా..'' అని అంటుంది సుక్క తను సేతులు ముడుచుకుని వుండిపోతే.

ఎంత ఆలీసం అయిపోనాది... నాలుగు రోజులు...

సుక్క కాడికి ఎల్లి ఆలీసానికి క్షమాపణలు చెప్పుకోవాలి.

'సుక్కా... నిన్ను మనువాడ్డానికి నేను సిద్ధవేనే...'' అని సెప్పి ఆమెను గట్టిగా ముద్దు ఎట్టుకుని సంతోషపరచాల.

ఆ పని ఏదో ఈ రేత్తిరికే సేత్తే మంచిదిగందా...

ఆకాసెంలోకి సూసేడు సెంద్రుడు. తెల్లగా మేఘం ఒకటొచ్చి సెంద్రుడిని మూసేసింది. 'ఆ తాగుబోతు కోటేసుగాడు కల్లు పాకలోనే ఉండివుంటాడు. తను ఎల్లి సుక్కను కలుసుకోవాలి. తన మనసు ఇప్పి ఆమె ముందు ఉంచాలి... అనుకున్నాడు సెంద్రుడు. మంచం దిగేడు. తూలుతూ నడుసుకుంటూ గుడిసెలోకి ఎల్లేడు. పెట్టె తెరిసి ఉన్న గుడ్డల్లో మంచిదనుకున్న ఫాంటు ఒకటి ఏరుకున్నాడు. దాన్ని ఏసుకుని ఒక బొమ్మల సొక్కా కూడా తొడిగేడు.

'రాజాలాగున్నాను... ఈ బట్టల్లో నన్ను సూసి నాదంటే సుక్క అమాంతం తన కాడికొచ్చి కౌగిలించుకుంటాది...' అనుకున్నాడు.

సాలు... సుక్క తోడు దొరికితే ఇక తనకు ఏం గావాల? ఆ అందాల సుక్కకోసం తను పేనాలు కూడా పనం పెడతాడు. ఆమెకు ఏ కట్టం రాకుండా సూసుకుంటాడు. గుడిసెలోంచి బయటికొచ్చి కట్టపడి గడ్డికోసుకుని అమ్ముకునే కట్టం ఆమెకు ఉండదు. పాకలోనే పడివుండి సక్కగా సంసారం సేసుకోవడమే ఆమె పని. తను పొలంనుంచి ఇంటికి ఒచ్చేసరికి సక్కగ ఉతికిన సీర కట్టుకుని, సుబ్బరంగా తయారయ్యి గుమ్మంకాడ తనకోసం ఎదురు సూత్తా కూర్చుంటాది. తను రాగానే ఆమెను అమాంతం ఎత్తుకుని ముద్దుల్లో ఆమె ఒల్లంతా ఎంగిలి సేసెసి అల్లరి పెడతావుంటే—

"అబ్బబ్బ... ఏటిది... ఊపిరి గూడా సలపనియ్యవా ఏంది... ముందా మట్టి ఒల్లు సుభ్రం చేసుకో. సక్కగా స్నానం చెయ్యి...'' అంటుంది.

సిన్నగా నవ్వుకుంటా ఎల్లి తను తానం సేత్తాడు. పూలరంగడిలా తయారైపోతాడు.

ఆ తరువాత సుక్కను ఎంటబెట్టుకుని సినిమా సూడ్డానికి ఎల్తాడు.

బతుకంటే సుక్కతోటి బతుకే బతుకు.


అప్పుడే వాడికి కడుపులోంచి పుల్లగా... సారా తాలూకు తేన్పు ఒచ్చినాది.

సుక్క తన మొగుడు తాగుబోతు అనే కందా ఆడంటే మండిపడతాంది. మరి తను గూడా ఇలా తాగడం మొదలు ఎడితే తనతో పేమగా ఉంటదా సుక్క? ఆలోసించసాగేడు.

ఆ... సుక్కకోసం తాగడం మానేస్తాడు.. తనేం ఆ సారాకోసం సుక్కను ఒదులుకోడు. ఏదో... ఆడు బలవం తం సేసాడని ఈ రోజు తాగేడు గానీ తనకు అదేం అలవాటు కాదుగందా...

సుక్క అందం పంచుకోడంలో నిసాముందు ఆ సారా నిసా ఏపాటిది... తలుపు సప్పుడైనాది.

ఆచ్చెర్యపోనాడు. అది తన గుడిసె తలుపేనా... ఇంత రేత్తిరి కాడ ఎవురు వచ్చివుంటారు?... తన బెమకాదు కదా...



మళ్లీ సప్పుడైనాది తలుపు...

సుక్కాగాబోలు.. తన తలుపు తడతన్నాది... తన గుండె తలుపు తట్టినాది మొన్న... ఈ రోజు ఇంటి తలుపు తడుతున్నాది.

'ఏరా సెంద్రుడూ... నన్ను పెళ్లి చేసుకోరా...' అని సెప్పడానికి ఒచ్చిందేమో!

'ఆ... ఒత్తన్నా... ఎవరారు...' అంటూ ఎళ్లి తలుపు తీసేడు సెంద్రుడు.

కళ్లింతలు సేసుకుని అలాగే సూత్తండిపోనాడు.

కలా... నిజమా... ఆలోసెనల్లో పడిపోనాడు...

ఆడి ఎదురుగా సుక్క నిలబడివున్నాది.

'తప్పైదియ్యా... నేను అలీసల చేసినాను.' నన్నో ఎదవకింద జమకట్టుకుని సుక్క వచ్చేసినాది.

"నిన్నొదిలి నేనండలేనురా... అందుకే వచ్చేసినాను..." అని చెప్పద్ది అనుకున్నాడు.

"సుక్కా... నువ్వా..." అన్నాడు ఆడు సంతోషంగా.

సుక్క ఆడు కట్టుకున్న గుడ్డల ఒంక ఆచ్చర్యంగా సూసినాది.

"ఏరా సెంద్రుడూ... ఏడికయినా బయలుదేరినావా?" అంది సుక్క.

ఆ సమయంలో ఆడికి ఎక్కడలేని సిగ్గా వచ్చేసినాది. సిన్నగా నవ్వాడు.

"అవునే... నీకాడికే బయలుదేరినా... గింతలో నువ్వే ఒచ్చినావు..." అన్నాడు.

"నా కాడికా?" అంది ఆచ్చెర్యంగా సుక్క.

"ఆడనే నిలబడి పోనావు... ముందుగా లోపలికి రావే..." అన్నాడు సెంద్రుడు ఆమె అందమైన ముకంలోకి సూస్తూ.

సుక్క లోపలకు ఒచ్చినాది. సుక్క సెయ్యి అట్టుకుని దగ్గరకు లాక్కున్నాడు ఆడు. కలవరపడి పోనాది సుక్క.

"ఏట్రా... ఏటిది..." అంది ఆడి సెయ్యి ఇడిపించుకుని సుక్క.

"ఇంతకాలవూ నీతోటే వుంటూ కూడా నీ మనసు ఎరక్కపోయినానే... అందుకు సెమించు... నువ్వు నన్ను కోరతండావని తెలుసుకుని, నీకు సుకం ఇయ్యాలని నీ కాడికే ఒత్తన్నాను. గింతలో నువ్వే ఒచ్చినావు... పర్లేదులే... నిన్ను మనువాడ్డానికి నేను సిద్దమే... రావే... ఈ రేత్తిరి సుకంగా అనుబగిద్దాం... రా..." అన్నాడు సెంద్రుడు.

"ఏట్రా ఏటి మాట్టాడతన్నావు... నీ కెట్టైనా తెలుస్తాందా... ఎవుడు సెప్పాడు నీకియన్నీ... నేను నిన్ను మనువాడ్డం ఏంటి... " అంది సుక్క.

సెంద్రుడి పేలాపన ఆమెకు అంతు సిక్కటం లేదు.

"అదేనే... ఆ కోటేసుగాడు నిన్ను సుకపెట్టడం లేదు... ఆడిని ఒదిలి నన్ను కట్టుకుందా మనుకుంటున్నావు... అందుకోసమే గందా... ఆ రోజు నన్ను రప్పించినావు... నోరిప్పి సెప్పకపోయినా ఇసయం నేను తెలుసుకున్నాను..."

సుక్క సిత్రంగా సూసింది ఆడివంక.

"ఒరి పిచ్చిసన్నాసి.... అలా గెందుకు



ఫైల్స్

"సెక్రటరీ పెండింగ్‌లో ఫైళ్లెన్నో చూసి చెప్పు" ఆఫీసర్ అడిగాడు.

"అలాగేసార్. మొత్తం నాలుగు కిలోలు వుండొచ్చండి" వెంటనే చూసి చెప్పాడు సెక్రటరీ.

—పి. రమేష్‌బాబు
(హైదరాబాద్)





### మందు

"డాక్టరుగారూ మా ఆవిడ రోజురోజుకీ లావెక్కి పోతోంది. కాస్త సన్నబడేందుకు మందేమైనా యిస్తారా?" గోపీనాథ్ అడిగాడు.

"మందులేం అక్కర్లేదు కానీ నే చెప్పినట్టు చేయ్. వో అమ్మాయి ఫోటో జేబులో పెట్టి ఆ షర్ట్‌ను వుతకటానికి మీ ఆవిడకివ్వు. చాలు. ఆవిడే సన్నబడుతుంది" వివరించాడు.

—కె.మరేఖ (హైదరాబాద్)

అనుకున్నావురా... నువ్వునాకు తమ్ముడులాంటి ఓడివిరా..." అంది సుక్క.

సెంద్రుడు కలవరపడిపోనాడు.

"అదేటి... అలాగంటున్నావేంది?"

"అవ్ను నా సెంద్రుడు... నా తమ్ముడు ఒకడు పది సంవత్సరాల ముందు పాము కరిసి సచ్చిపోనాడురా... నిన్ను సూసినప్పుడల్లా అదే గురుతు ఒచ్చేవోడు. నిన్ను పాము కరిసినపుడు కూడా మళ్లీ అదే గురుతొచ్చినాది. అందుకే రచ్చించినాను. ఒక మడిసికి మరోమడిసి సాయం సెయ్యడం తప్పుగాదు గందా... అంతదానికి నేను మనువాడబోతానని ఎలా అనుకున్నావురా..." సుక్క కొంచెం బాధగా అంది.

కొత్త ఇసయం ఇంటున్నట్టు సుక్కముకం లోకి సూస్తావుండి పోనాడు ఆడు.

"కోటేసుగాడు తాగి ఒత్తాడు. నన్ను తంతాడు. అందుకని నేను ఏడుత్తా వుంటాను. అయితే మాత్తరం... ఆడిని నేను ఎందుకు ఒగ్గేస్తానురా?... అది నాయం కాదు గందా..."

తల ఒంచుకున్నాడు ఆడు. సుక్క గురించి ఎంత తప్పుగా అనుకున్నాడు. మొగుడు ఎలాంటోడైనా ఆడితోనే జీవితం గడపాలనుకుంటా వుంది సుక్క. తను మాత్తరం ఒక ఎదవలాగ ఆలోసించినాడు. ఒక ఆడది మొగుడితో సుకంగా లేకుండా వుండి మరో మగాడికి ఆపదలో సాయం సేత్తే దాని అర్థం అది మొగుడిని ఒగ్గేసి ఆ రెండో మగాడిని కట్టుకోవాలని అనుకోటం తప్పుగందా... అలా ఆలోసించిన తన మనసు ఎంత సిన్నది. తనలాంటి ఎదవకి ఎంత పెద్ద సిచ్చ ఏసినా అది తక్కువే అవుద్ది... సెప్పుచ్చుకుని వాయించినా అది సిన్నసిచ్చే.

సుక్క తనని తమ్ముడనుకుంటావుంది. తను మాత్తరం ఒక పశువునాగ ఆమె అందాలు సూసి మురిసిపోయి ఆమెకు సుకం అందించాలను కుంటావున్నాడు. ఎదవబుద్ధి కాదూ తనది?!

'నీతో ఏనాడైనా నేను తప్పుగా మసిలేనా? కూడని రీతిలో పలికేనా? నీకు ఎందుకీ బుద్ధి పుట్టినాదిరా?" అడిగింది సుక్క.

ఛెళ్లున సెంపమీద ఎవురో సరిసినట్లయినాది ఆడికి.

తప్పు సుక్కది కాదు.. తనదే...

అమాంతం ఆడు సుక్క కాళ్లమీద పడిపోనాడు.

"నన్ను సెమించనే... ఎదవ ఆలోసెనలతో ఏటేటో అనేసాను... నీ మనసులో ఏటున్నాదో ఎరక్కుంటా నోరు జారిపోనాను. నన్ను తమ్ముడిగా సూస్తన్నావు నువ్వు కానీ నా ఎదవ మనసు మాత్తరం నిన్ను కోరుకున్నాది... అదంతా మరిసిపోయే... నన్ను సెమించు..." అన్నాడు సెంద్రుడు.

"నీ... ఏటది... లెగు..." అంది సుక్క.

ఆడు లేచినాడు.

"నన్ను సెమించానని సెప్పవే.." అన్నాడు ఆడు.

సిన్నగా నవ్వింది సుక్క.

"సడేలే..." అంది.

నోరు కదపకుండా నిలబడిపోనాడు సెంద్రుడు.

"నువ్వు మంచోడి వనుకున్నాన్రా.. ఈ సారా తాగటం ఎప్పుడు మొదలెట్టినావు?" అంది సుక్క.

"ఈ రోజేనే... బుద్ధి గడ్డి తిని... ఇక ముందెన్నడూ తాగనే..." అన్నాడు ఆడు సిన్నగా.

"సత్తెంగా?" అంది ఆమె నమ్మకం లేనట్టు.

తల ఊపేడు ఆడు.

"పెమాణం సెయ్యరా" అంటూ సెయ్యి ముందుకు పెట్టింది సుక్క.

సుక్క చేతిలో సెయ్యి వేసినాడు సెంద్రుడు.

ఆ సమయంలో ఆడికి ఏటి అన్పించలేదు. గతంలో సుక్క శరీరం తాకగానే ఆడిలో ఏవేవో ఎర్రి ఆలోసెన్లు ఒచ్చేవి. అక్క సెయ్యి తమ్ముడు అట్టుకుంటే అలాంటి ఆలోసెన్లు రావుగందా...

"అది సరే... ఇలా గొచ్చినావు ఎందుకు?" అడిగేడు.

అప్పుడే గురుతు ఒచ్చినాది సుక్కకు తను ఒచ్చిన పని.

"అదేరా... ఆడింకా గుడిసెలోకి రాలేదు.. నాకేదో గుబులుగా ఉన్నాది. రోజూకంటే ఆలీసెం అయ్యినాది... తాగి తాగి ఏ రోడ్డు మీదనో పడిపోలేదు గందా అని బయం కలుగుతున్నాది. ఆడిని ఎతుక్కురావాలని బయలుదేరాను. ఒక్కత్తినే పోలేక తమ్ముడులాంటి నిన్ను సాయం తీసుకుపోవాలని ఒచ్చినా..." అంది.

"పదక్కా... ఇద్దరం ఎల్లి ఆ తాగుబోతు ఎదవ ఎక్కడున్నా ఎతికి తీసుకొద్దాం..." అన్నాడు సెంద్రుడు.

సెంద్రుడు తనని 'అక్కా' అనటం సాలా సంతోసం కలిగించినాది సుక్కకు.

"పదరా" అంది.

గుడిసె బయటకు ఒచ్చేరు ఇద్దరూ... కుక్కి మంచం ఎత్తి గుడిసెలో పెట్టాడు సెంద్రుడు. తలుపు మూసేడు.

"పదక్కా.." అన్నాడు.

ఇద్దరూ కదిలేరు.


నడుస్తానే ఆకాసంలోకి సూసేడు సెంద్రుడు.

తెల్లమేగం అడ్డుతొలిగి పోనాది. సెంద్రుడు సక్కగా కనపడుతున్నాడు.

సెంద్రుడు నీరసంగా ఎలుగుతున్నాడు.

సెంద్రుడికి దగ్గర్లో ఒక సుక్క మాత్తరం బాగా ఎలుగుతున్నాది. *

### అనుభవం — AVM




### నచ్చాలి

